

రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా. 6:24 (మంగళవారం)

సెహరీ

ఉ. 4:50 (బుధవారం)

## 27న ఇఫ్తార్ విందు



- హాజరుకానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి
- ఆధ్యాత్మిక కార్యక్రమం విజయవంతానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- సన్నద్ధత సమన్వయ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

వివరాలు 7లో

18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
మంగళవారం 25 మార్చి 2025
పేజీలు 8

# అవినీతిలోనూ..
# అన్నీ తానై...



## అధికారాన్ని అడ్డుపెట్టుకొని అడ్డగోలుగా..

(జగ్గయ్యపేట, మార్చి 24 మేజర్ న్యూస్)

తన అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమార్జనే ధ్యేయంగా అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడుతున్న సర్కిల్ ఇన్స్పెక్టర్‌పై ప్రజలు పలు రకాల విమర్శలు కురిపిస్తున్నారు. అన్ని అసాంఘిక కార్యకలాపాల్లో అవినీతిలో అన్ని తానై సివిల్ సెటిల్మెంట్ చేసుకుంటూ అందిన కాడికి దోచుకోవటం జరుగుతుందని ప్రజలు వాపోతున్నారు. నియోజకవర్గంలో ఆయన తీరు పట్ల తన క్రింది స్థాయి అధికారులు సిబ్బంది అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఫలితంగా శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందనే విమర్శలు సర్కిల్ పరిధిలో బాగా వినిపిస్తున్నాయి. సర్కిల్ ఇన్స్పెక్టర్ తన అనుచరులను తమ కలెక్షన్ ఏజెంట్లుగా అనేక సివిల్ సెటిల్మెంట్‌లతో పాటు అనేక అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారితో ఆర్థిక ఒప్పందాలు కుదుర్చుకొని లా అండ్ ఆర్డర్ నిర్వహణలో జాప్యం చూపిస్తున్నారని ఆరోపణలు పేటలో



## వినియోగదారుల హక్కులకు
# భరోసా కల్పిస్తాం



- విజయవాడలో కొత్త అదనపు వినియోగదారుల ఫోరం బెంచ్ ప్రారంభం
- విస్తృతంగా వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పిస్తాం
- రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ : వినియోగదారుల హక్కులకు రక్షణ, భరోసా కల్పించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. 2

# ఉగాది రోజున
## లబ్ధిదారుల చేతికి తాళాలు

రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం నగర పరిధిలోని 432 మంది టిడ్కో గృహాల లబ్ధిదారులకు ఉగాది రోజున వారి చేతికి తాళాలు అందిస్తామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.సోమవారం మధ్యాహ్నం మంత్రి మచిలీపట్నం నగర పరిధిలోని గోసంఘంలోని టిడ్కో గృహ సముదాయాలను సందర్శించారు. గోసంఘం టిడ్కో గృహ సముదాయాల వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ 2014-19 టిడిపి ప్రభుత్వం హయాంలో మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)



## వినియోగదారుల హక్కులకు భరోసా కల్పిస్తాం

విజయవాడ సిటీ సివిల్ కోర్టు సెంటర్ లో వినియోగదారుల కమిషన్ రెండో అదనపు బెంచ్ ను సోమవారం బెజవాడ బార్ అసోసియేషన్ భవనం రెండో అంతస్థులో మంత్రి నాదెండ్ల మనోహర్, పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరవ్ గౌర్, ఫోరం చైర్మన్, బెజవాడ బార్ అసోషియేషన్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాణ్యతలేని సరుకులు, కాలం చెల్లిన వస్తువులు అమ్ముతూ వినియోగదారులను మోసం చేసే వారిపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. విజయవాడలో వినియోగదారుల హక్కులకు వేదికగా ఈ అదనపు బెంచ్ పనిచేస్తుందన్నారు. అంతేకాకుండా వినియోగదారులకు తగిన సమాచారం అందించడంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పిస్తామన్నారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వినియోగదారుల ఫోరం కేసుల పరిష్కారం, వినియోగదారులకు పరిహారం అందించడంలో చాలా ముందుందన్నారు. రాష్ట్రంలో 1,33,736 కేసులు వినియోగదారుల ఫోరంలో నమోదు చేస్తే చాలా వరకు వాటిని పరష్కరించడం జరిగిందన్నారు. వినియోగదారుల జిల్లా ఫోరం లో రూ. 50 లక్షల విలువ వరకు, రాష్ట్ర ఫోరంలో రూ.2 కోట్ల విలువ వరకు కేసులు నమోదు చేయవచ్చన్నారు. వినియోగదారుడే రాజు అని, ప్రజలు ఎవర్ని చూసి భయపడాల్సిన అవసరం లేదన్నారు. కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్లాలన్నారు. దేశంలో మొదటిసారి రాష్ట్రంలో డిజిటల్ క్యాంపెయిన్‌ను స్కూల్స్, కాలేజీల్లో ప్రచారం చేస్తామన్నారు. వినియోగదారుల హక్కులపై విస్తృతంగా అవగాహన కల్పిస్తామన్నారు. మచిలీపట్నం వెళ్లాలంటే వినియోగదారులకు గతంలో చాలా ఇబ్బందిగా ఉండేదన్నారు. ఇప్పుడు విజయవాడలో వినియోగదారుల హక్కుల కోసం అదనపు బెంచ్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ వినియోగదారుల హక్కులను కాపాడటంలో ముందుంటుందన్నారు. కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరవ్ గౌర్, విజయవాడ వినియోగదారుల అదనపు బెంచ్ ఫోరం ఛైర్మన్ సీహెచ్. కిషోర్, సభ్యులు కే.శశికళ, బెజవాడ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అరిగల శివ రామ ప్రసాద్, అధ్యక్షులు కె. చంద్రమౌళి, ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుల సీహెచ్. అజయ్ కుమార్, బెజవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సోము కృష్ణ మూర్తి, తదితరలు పాల్గొన్నారు.

## ఉగాది రోజున లబ్ధిదారుల చేతికి తాళాలు



ఇల్లు లేని ప్రతి ఒక్క పేదవాడికి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో తీవ్రమైన కృషి చేసి జిల్లాలో టిడ్కో గృహాలను నిర్మించామన్నారు. ఈ నిర్మాణంలో ఎక్కడా కూడా ఇటుకరాయి వాడకుండా నిర్మాణం మొత్తం కేవలం కాంక్రీట్ పోతతోనే అదునాతన సాంకేతిక పరిజ్ఞానంతో, పటిష్టమైన పునాదితో నిర్మించామని తెలిపారు. 2019లో మచిలీపట్నం కార్పొరేషన్ పరిధిలో దాదాపు 6,400 గృహాల నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి అనుమతులు పొందామని, అయితే ఆనాడు 4,176 గృహాలకు పునాదులు వేసినప్పటికీ కొన్ని సమస్యల వల్ల 2,304 గృహాలను పూర్తి చేయగలిగామని, త్వరలో మిగిలిన వాటిని కూడా పూర్తిచేసి అర్హులైన వారికి అందిస్తామన్నారు. గోసంఘం టిడ్కో గృహ సముదాయాలలో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ, ఇతర మౌలిక వసతులను కల్పించామని, త్వరలో ఇక్కడ అంగన్వాడి కేంద్రం, పట్టణ ప్రాథమిక కేంద్రం, షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇల్లు నిమిత్తం నగదు చెల్లించిన లబ్ధిదారులకు ఇల్లు పొందకపోయి ఉంటే వారందరికీ తిరిగి డబ్బులు చెల్లించే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి డబ్బులు చెల్లింపునకు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా జిల్లాలోని క్రీడాకారులందరికీ ఉపయోగపడే విధంగా అథ్లెటిక్ ట్రాక్, స్విమ్మింగ్ పూల్, ఇతర క్రీడల కోర్టుల్ల నిర్మాణానికి పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో సుమారు రూ.50 కోట్ల వ్యయంతో మల్టీ పర్పస్ స్టేడియం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు.గ్రహ సముదాయాల వద్ద మొక్కలను నాటి కాలనీలో పచ్చదనానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు మంత్రి ఈ సందర్భంగా సూచించారు. అదేవిధంగా కాలనీలోని ప్రజలు సైతం సొసైటీలుగా ఏర్పడి కాలనీ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడ్కో గృహాల ప్రాజెక్ట్ ఆఫీసర్ బి చిన్నోడు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు గొర్రెపాటి గోపిచంద్, కూటమి నాయకులు బండి రామకృష్ణ, రామారావు, సుబ్రహ్మణ్యం, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిలో అన్నీ తానై.....

(మొదటిపేజీ తరువాయి)

బాగా వినిపిస్తున్నాయి. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ఏకపక్షంగా వ్యవహరిస్తూ అధికార పార్టీ ఏజెంట్గా పనిచేస్తున్నారని ఆరోపణలు కూడా పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి.సర్కిల్ స్థాయి అధికారి ఈ విధంగా వ్యవహరించడం పట్ల బాధితులు అసహనం వ్యక్తపరుస్తున్నారు.గ్రామాలలో స్థానిక అధికారులు దగ్గర న్యాయం జరగకపోవడంతో సర్కిల్ ఇన్స్పెక్టర్ అధికారికి ఫిర్యాదు చేసుకోవడం సహజం కానీ అలాంటి సర్కిల్ ఇన్స్పెక్టరే అవినీతికి పాల్పడుతూ అధికార పార్టీకి కొమ్ముకాస్తూ న్యాయాన్ని ధర్మాన్ని మార్కెట్లో వస్తువు లాగా అమ్ముతూ జేబులు నింపుకుంటూ తన విధుల పట్ల బాధ్యత రహితంగా వ్యవహరిస్తూ అధికారాన్ని అడ్డుపెట్టుకొని అడ్డగోలుగా అక్రమార్జనకు పాల్పడుతున్నాడని ప్రజలు బాటసంగా చర్చించుకుంటున్నారు.ఆ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో కూడా న్యాయం జరగకపోవడంతో ప్రజలు లబోదిబోమంటున్నారు. ఇటీవల జరిగిన పెనుగంచిప్రోలు తిరుపతమ్మ అమ్మవారి తిరునాళ్లలో జరిగిన ఘర్షణలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉద్దేశపూర్వకంగానే అధికార పార్టీని మెప్పించేందుకే ప్రతిపక్ష పార్టీ వాళ్ళపై ఏకపక్షంగా వ్యవహరించి అమాయకులపై అన్యాయంగా అక్రమ కేసులు బనాయించాడని, అలాగే సంక్రాంతి సంబరాల ముసుగులో కోడి పందాలు ఇతర అసాంఘిక కార్యాకలాపాలే కాకుండా క్యాసినో కి కూడా అనధికారకంగా అనుమతులు ఇచ్చి భారీ మొత్తంలో నిర్వాహకులు నుండి ముడుపులు తీసుకున్న ఘనుడు ఆయనే. ఈ ప్రాంతంలో నిర్వహించే అక్రమ ఇసుక, మైనింగ్, రేషన్ బియ్యం, చికెన్ వేస్ట్, మూగ జీవాల రవాణా, లాడ్జి లలో అసాంఘిక కార్యకలాపాలు తదితర అక్రమ రవాణాలను తానే అక్రమార్కులతో లూపాయికారక ఒప్పందాలు చేసుకొని వారి అక్రమ వ్యాపారాలకు సహకరిస్తున్నట్లు సమాచారం. ప్రమాదాల నివారణ చర్యల్లో కూడా విఫలమయ్యారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ప్రాంత పరిధిలో జరిగే అక్రమ వ్యాపారాలు సర్కిల్ ఇన్స్పెక్టర్ సహకారాలతో జరుగుతున్నట్లు గుసగుసలు బాగా వినిపిస్తున్నాయి. ఈ విధంగా అధికార పార్టీ నేతలకు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష పార్టీ వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ వారిని బెదిరింపులకు పాల్పడుతూ అనేక విధాలుగా భయభ్రాంతులకు గురిచేస్తూ వారి నుండి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం వద్ద అక్రమ దందాలు నిర్వహిస్తున్నట్లు వినికిడి. ఈ విధంగా ఈ ప్రాంతంలో పోలీసు వ్యవస్థ పై అవినీతి ఆరోపణలు బాగా వినిపిస్తున్నాయి. కనుక ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు అవినీతి అధికారులపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొని పోలీస్ సేవలు ఈ ప్రాంత ప్రజలకు అందించాలని కోరుతున్నారు.

## నూతన ఏజీపీగా నియమితులైన కొల్లిపల్లి రవి



**పామర్రు మార్చి 24 మేజర్ న్యూస్ :** గుడివాడ ప్రిన్సిపుల్ సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ కోర్టు కు ఎజిపి (అసిస్టెన్స్ గవర్నమెంట్ ప్లీడర్)గా నూతనంగా నియమితులైన కొల్లిపల్లి రవి బంగారం పామర్రు స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజాను కలిశారు. గతంలో అడిషనల్ పబ్లిక్ ప్రాసీక్యూటర్(ఎపిపి)గా, గుడివాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గా, కార్యదర్శిగా పనిచేసిన ఆయనకు ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలియచేసినారు. ఈ సందర్భంగా కొల్లిపల్లి రవి మాట్లాడుతూ తన నియామక ఉత్తర్వులు కు సహకరించిన పామర్రు గుడివాడ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, వెనిగళ్ళ రాము, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. చిత్తశుద్ధితో పనిచేసి తనకు అందించిన పదవికి న్యాయం చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పామర్రు నియోజవర్గ జనసేన పార్టీ అధ్యక్షులు తాడిశెట్టి నరేష్,. పెద పారుపూడి మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి (చంటి), పామరు మండల అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, మొవ్వమండల అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వర రావు, తోట్లవల్లూరు మండల అధ్యక్షులు వీరపనేని శివరాం, పమిడిముక్కల మండల అధ్యక్షులు రాజులపటీ శ్రీనివాసరా వు, చాట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి జడ్పీటీసీ దంపతుల చేయూత



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** స్థానిక ఆదరణ వృద్ధాశ్రమంలో అనాథ వృద్ధులకు చల్లపల్లి జడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి..శివప్రసాద్ దంపతులు చేయూత అందించారు. రాజులపాటి నాంచారయ్య (ప్రధమ వర్ధంతి) – నాంచారమ్మ దంపతుల జ్ఞాపకార్థం ఆనాథ వృద్ధులకు అన్నదానం చేశారు. నెల రోజు లకు సరిపడా రూ.10వేల విలువైన నిత్యావసర సరుకులను వితరణగా అందచేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ దంపతులు మాట్లాడుతూ, అనాథ వృద్ధులకు చేయూత అందించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పండు, మణి, భద్రి తదితరులు పాల్గొన్నారు. ఆశ్రమ నిర్వాహకులు జంజనం రామ్మోహనరావు దంపతులను అభినందించారు.

## ప్రజలకు జవాబుదారీగా బాధ్యతతో పనిచేస్తున్నా

### ఎమ్మెల్యే కుమార్ రాజా



పామర్రు మార్చి 24 మేజర్ న్యూస్ : ప్రజలకు జవాబుదారిగా బాధ్యతతో ఉంటూ వారి కనీస అవసరాలు తీర్చేందుకు తగిన కృషి చేస్తున్నామని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఎన్నికల ముందు గ్రామాల్లో పర్యటించిన సమయంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. పామర్రులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం కూటమి పార్టీల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ రానున్న మూడు నెలల కాలంలో ఆయా గ్రామాల్లో పర్యటించి గతంలో వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు తగు చర్యలను రూపొందించి ఆ వివరాలను ఆయా గ్రామాల ప్రజలకు వివరిస్తామని తెలిపారు. అధికారంలోకి వచ్చిన 9 నెలల కాలంలోనే ప్రజాసమస్యలపై స్పందించి కొంతవరకు అభివృద్ధి పనులను కూడా చేపట్టడం జరిగింది అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం చేపట్టిన వివిధి కార్పొరేషన్ల ద్వారా చేపట్టిన రుణ సదుపాయాలను అర్హులు సద్వినియోగపరచుకునేలా చూడాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా పెద్ద ఎత్తున రుణాలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అలాగే దళితులకు సంబంధించి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మే నెల నుండి రుణాల మంజూరు కార్యక్రమం ఉంటుందన్నారు. పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, రానున్నకాలంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసి గ్రామాల్లో పార్టీని మరింత పటిష్ట పరిచే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. నామినేటెడ్ పదవులకు సంబంధించి ఈ నెల నుండి వచ్చే నెలలోపు అన్ని పదవులు దాదాపుగా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే మార్కెట్ కమిటీలు, దేవస్థానం పాలక మండళ్లు, సహకార సంఘాలు సంబంధించి జాబితాలను అధిష్టానానికి అందించడం జరిగిందని, దీనిపై అధిష్టానం పరిశీలన జరుపుతోందన్నారు. త్వరలోనే పార్టీ కోసం కష్టపడిన వారికి ఈ పదవులు లభిస్తాయని ఆయన తెలిపారు. అలాగే గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీలు కూడా పార్టీ పరంగా ఏప్రిల్ నెలాఖరులోగా పూర్తి చేసేందుకు పార్టీ అధిష్టానం తగిన ప్రణాళికను రూపొందించినట్లు చెప్పారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతి బుధవారం తాను ఒక్కొక్క మండలంలో అందుబాటులో ఉంటానని కార్యకర్తలు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఆ సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని పామర్రు, మొవ్వ, తోట్లవల్లూరు, పమిడిముక్కల, పెదపారుపూడి మండలాలకు చెందిన పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, లింగమనేని రామలింగేశ్వరరావు, రాజుపాటి శ్రీనివాసరావు, వీరపనేని శివరాం, చలసాని రమేష్ చౌదరి, తెలుగు మహిళ జిల్లా అధికార ప్రతినిధి మైనేని ఇందిర, కృష్ణ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, జనసేన పార్టీ పామర్రు నియోజవర్గ ఇంచార్జి తాడిశెట్టి నరేష్, ఆ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణ సుమన్, శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి అంబటి రాజ్యలక్ష్మి లతో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడిగా డాక్టర్ సూర్యదేవర కేశవరావుబాబు



**అమరావతిమేజర్ న్యూస్ :** వైద్య రంగంలో విశేష సేవలం దించిన డాక్టర్ సూర్యదేవర కేశవరావు బాబు ప్రతిష్టాత్మకమైన పదవికి ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యుడిగా ఆయనను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆంధ్ర విశ్వ విద్యాలయం నుంచి ఎంబీబీఎస్ పూర్తి చేసిన డాక్టర్ కేశవరావుబాబు.. మధుమేహ చికిత్సా నిపుణులుగా విశిష్ట ఖ్యాతి గడించారు. మధుమేహం, రక్తపోటుకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు తెలుగు భాషలో పలు రచనలు చేసి, వైద్య పరిశోధనల్లోనూ తనదైన ముద్ర వేసుకున్నారు. విజయవాడ నగరపాలక సంస్థ ఓడీఏ ప్రాజెక్టు వైద్యాధికారిగా, వీఎంసీ అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసరుగా, వీఎంసీ స్కూల్ హెల్త్ ప్రాజెక్ట్ హెల్త్ ఆఫీసరుగా సేవలందించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ విజయవాడ అధ్యక్షుడిగా సమర్థవంతంగా సేవలందించిన డాక్టర్ కేశవరావుబాబు.. ప్రస్తుతం ఐఎంఏ స్టేట్ వర్కింగ్ కౌన్సిల్ మెంబరుగా వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా, హాస్పిటల్ బోర్డ్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ నిర్వహించిన పలు కార్యక్రమాలకు పరిశీలకుడిగా వ్యవహరించారు. డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రామ్ సలహాదారుడిగా సేవలందించిన డాక్టర్ కేశవరావుబాబు.. వివిధ అంశాలపై టీవీ, రేడియో మాధ్యమాల్లో అనేక ప్రసంగాలు చేశారు. ప్రధానంగా మధుమేహానికి సంబంధించి అనేక సదస్సుల్లో ప్రసంగించి, అత్యాధునిక చికిత్సలను ప్రజలకు చేరువ చేసేందుకు అద్వితీయమైన కృషి చేశారు. డాక్టర్ కేశవరావుబాబు సేవలను మరింత విస్తృతంగా వినియోగించుకోవాలని సంకల్పించిన రాష్ట్ర ప్రభుత్వం.. ఆయనను ఏపీ మెడికల్ కౌన్సిల్ మెంబరుగా నియమించింది. ఈ నియామకం పట్ల డాక్టర్ కేశవరావుబాబు సంతోషం వ్యక్తం చేశారు. తనకు లభించిన ఈ పదవిని బాధ్యతగా భావించి, అంకితభావంతో సేవలందిస్తానని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యుడిగా నియమితులైన డాక్టర్ కేశవరావు బాబుకు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, పలువురు వైద్య నిపుణులు శుభాకాంక్షలు తెలియజేశారు. విజయవాడ నగర ప్రజలకు.. మరీ ముఖ్యంగా వన్ టౌన్ ప్రజలకు విశేష సేవలందించిన డాక్టర్ కేశవరావుబాబు.. ఏపీ మెడికల్ కౌన్సిల్ పదవికి మరింత వన్నె తెస్తారని వారు పేర్కొన్నారు.

## పర్వతాలలో ప్రయాణించడానికి ఎలక్ట్రిక్ వాహనాలను ఎంపిక చేయడానికి 5 కారణాలు

**విజయవాడ మేజర్ న్యూస్ :** పర్వత ప్రాంతాల్లో జీవించే వారి కోసం ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీలు) ప్రసిద్ధి చెందిన ఎంపికగా మారుతున్నాయి. వాటి వినూత్నమైన ఫీచర్లు, పర్యావరణానుకూలమైన డిజైన్ లు సవాలుతో కూడిన భూభాగాల్లో వాటిని సాఫీ, మరింత ఆనందకరమైన రైడ్ గా చేసాయి. పర్వత ప్రాంతాల్లో జీవిస్తూ, ప్రయాణించేటప్పుడు ఈవీని డ్రైవ్ చేయడానికి ఇక్కడ 5 గొప్ప కారణాలు ఇవ్వబడ్డాయి. ఈవీలకు పునరుత్పాదక బ్రేకింగ్ వ్యవస్థ ఉంటుంది. ఇది బ్రేకింగ్ సమయంలో కైనెటిక్ ఎనర్జీని గ్రహిస్తుంది, బ్యాటరీని రీఛార్జ్ చేయడానికి ఎలక్ట్రికల్ ఎనర్జీలోకి మారుస్తుంది. ఈ ఫీచర్ మీరు తరచుగా విరామాలు తీసుకుని, ఎంతో శక్తిని తిరిగి పొంది, మొత్తం సామర్థ్యాన్ని మెరుగుపరచుకునే పర్వత ప్రాంతాల్లో ప్రత్యేకించి ఉపయోగకరమైనది. ఈవీలకు తక్షణ టార్క్ ఉంటుంది, ఏటైన పర్వతాలు ఎక్కే సమయంలో ఎంతో ప్రయోజనకరమైనది. అనగా ఈవీలు త్వరగా వేగం పుంజుకుంటాయి, ఏటవాలుగా ఉండే ప్రాంతాల్లో కూడా సంప్రదాయబద్ధమైన ఇంటర్నల్ కంబస్టన్ ఇంజన్ (ఐసిఈ) వాహనాలను కూడా తరచుగా అధిగమిస్తాయి. ఇది కొండపైకి చేసే డ్రైవింగ్ ను సులభం చేస్తుంది, డ్రైవర్లకు ఆత్మవిశ్వాసం కలిగిస్తుంది, సందిగ్ధంగా ఉండే పరిస్థితులను నియంత్రిస్తుంది. ఈవీ డిజైన్ వాహనంలో బ్యాటరీ ప్యాక్స్ను తక్కువగా ఉంచుతుంది, ఇది గురుత్వాకర్షణ శక్తిని తగ్గిస్తుంది. ఇది ప్రత్యేకించి గాలి వీస్తున్న పర్వత రహదారుల్లో లేదా తీవ్రమైన మలుపులలో కారుకు మెరుగైన స్థిరత్వాన్ని ఇస్తుంది. ఇది మీరు నియంత్రణలో ఉండటానికి, రోడ్డు ఎంత మలుపులతో ఉన్నప్పటికీ సాఫీ, సురక్షితమైన రైడ్ ను ఆనందించడానికి సహాయపడుతుంది. ఈవీలు ఐసిఈ వాహనాలు కంటే సహజంగా మరింత సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. అవి బ్యాటరీ నుండి అత్యధిక శాతం శక్తిని కదలికగా మారుస్తాయి. ఇది ప్రత్యేకించి పర్వత ప్రాంతాల్లో ఉపయోగకరం. ఇక్కడ తరచుగా బ్రేకింగ్, యాక్సిలరేషన్ లు వినియోగించడం వలన శక్తి వినియోగం పెరుగుతుంది. ఈవీని సొంతం చేసుకోవడంలో ఉన్న అతి పెద్ద ప్రయోజనాల్లో ఒకటి దానిని ఇంట్లో ఛార్జ్ చేసుకోగలిగే సామర్థ్యం. వ్యక్తిగత ఛార్జర్ను ఏర్పాటు చేసుకోవడం వలన మీ వాహనం ఎల్లప్పుడూ పర్వత ప్రాంతాల్లో ప్రయాణించడానికి సిద్ధంగా ఉండటాన్ని నిర్థారిస్తుంది. పెట్రోల్ పంప్కి తరచుగా వెళ్లవలసిన అవసరం లేదు- కేవలం ఒక పూర్తి రాత్రి ప్లగ్ ఇన్ చేయండి, ఉదయం పూర్తిగా ఛార్జ్ చేసిన బ్యాటరీ సిద్ధంగా ఉంటుంది. మీరు పర్వత ప్రాంతాల్లో జీవిస్తుంటే, ఈవీ మీ యొక్క సరైన సహచరిగా ఉంటుంది. యంజి విండ్సర్, యంజి కామెట్, టాటా పంచ్ ఈవీ, సిట్రోయెన్ ఈ-సి3, టాటా టియాగో ఈవీ వంటి ఈవీలు వేగంగా ప్రసిద్ధి చెందాయి, తమ గొప్ప ఫీచర్లు, పర్యావరణానుకూలమైన ప్రయోజనాలతో నమ్మకం సంపాదించాయి. పర్వత ప్రాంతాల్లో మరింత సమర్థవంతంగా, సుస్థిరమైన విధానంలో ప్రయాణించాలని కోరుకునే వారి కోసం వాటిని గొప్ప ఎంపికగా చేసాయి.

# సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి



**గుడివాడ, మేజర్ న్యూస్ :** సీఎం రిలీఫ్ ఫండ్ నిధి కష్టాల్లో ఉన్న పేదలకు పెన్నిధి వంటిదని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ టిడిపి కార్యాలయం లో నియోజకవర్గ పరిధిలోని 28 బాధిత కుటుంబాలకు, 18 లక్షల, 89 వేల, 810 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే రాము సోమవారం ఉదయం అంద చేశారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే రాము, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న రోజుల వ్యవధిలో చెక్కులు రావడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడారు. ఆపద సమయంలో అత్యవసరంగా అప్పు చేసి వైద్యం చేయించుకున్న పేదలకు రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుందన్నారు. గుడివాడ నియోజకవర్గంలో ఏ ఒక్కరు వైద్యం కోసం ఇబ్బందులు పడకూడదని ఆశయంతో తన వంతు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ప్రైవేటు వైద్యశాలలో లక్షలు ఖర్చుచేసి వైద్యం చేయించుకున్న లబ్ధిదారులను ఆదుకునేందుకు చంద్రబాబు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గుండెజబ్బు వస్తే రూ.60వేలు విలువైన ఇంజక్షన్లు గుడివాడ ప్రభుత్వ హాస్పిటల్ లో ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. జగన్ ఆర్థిక అరాచకాలు సృష్టించి, అప్పులుచేసి రాష్ట్ర ఖజానాను ఖాళీ చేశారని విమర్శించారు. కష్టమైనా అభివృద్ధి, సంక్షేమం దిశగా చంద్రబాబు పాలన అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ టీడీపీ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, చేకూరి జగన్మోహనరావు, జనసేన జిల్లా కార్యదర్శి పేర్ని జగన్, నియోజకవర్గ పరిధిలోని టిడిపి నాయకులు రెడ్డి అప్పారావు, సాంబయ్య, కొడాలి రాజా, పొట్లూరి రవి, అంజిరెడ్డి, వసంతవాడ దుర్గారావు, సింగవరపు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

### క్లెయిమ్ సెటిల్‌మెంట్ రేషియోలో అగ్రగామిగా ఎస్యూడీ లైఫ్


**విజయవాడ మేజర్ న్యూస్ :** దేశంలో ప్రముఖ భీమా సంస్థగా పేరుగాంచిన స్టార్ యూనియన్ దైఇచీ లైఫ్ ఇన్సూరెన్స్ తన క్లెయిమ్ సెటిల్మెంట్ రేషియో లో పెరుగుదల సాధించినట్లు ఎస్ యూడీ డైరెక్టర్ అభయ్ తివారి తెలిపారు. తన క్లెయిమ్ సెటిల్‌మెంట్ అనుభవాన్ని నిరంతర మెరుగుదలతో ఆవిష్కరణ, సమర్థత, కస్టమర్ కేంద్రీకృతత పై దృష్టి పెట్టి విప్లవాత్మకంగా మారుస్తోందన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మాత్రమే, ఎస్ యూడీ లైఫ్ వ్యక్తిగత క్లెయిమ్ల కోసం 98.29 శాతం సెటిల్‌మెంట్ రేషియో, గ్రూప్ క్లెయిమ్ల కోసం 95.53 శాతం, ప్రధాన్ మంత్రి జీవిత జ్యోతి బీమా యోజన (పీఎం జేజేబీవై) క్లెయిమ్ల కోసం 99.09 శాతం సెటిల్‌మెంట్ రేషి యో సాధించిందన్నారు. అదనంగా, అదే ఆర్థిక సంవత్సరంలో, కంపెనీ 1,992 వ్యక్తిగత మృతిచెందిన క్లెయిమ్‌లను రూ. 120.97 కోట్ల విలువతో, 2,190 గ్రూప్ క్లెయిమ్‌లను రూ. 159.16 కోట్ల విలువతో, 17,386 పీఎంజేజేబీవై క్లెయిమ్‌లను 347.72 కోట్లతో విజయవంతంగా సెటిల్ చేసిందన్నారు. ఈ అంకెలు ఎస్ యూడీ లైఫ్ యొక్క క్లెయిమ్ సెటిల్‌మెంట్లో ఇటీవలేళ్లలో ఉన్న నిరంతర మెరుగుదల పథాన్నీ సూచిస్తున్నాయన్నారు. కంపెనీ యొక్క 2023-24 ఆర్థిక సంవత్సరం పనితీరు 2022-23 ఆర్థిక సంవత్సరం నుండి గణనీయమైన మెరుగుదలని సూచిస్తుందని, ఆ సమయంలో అది వ్యక్తిగత క్లెయిమ్ల కోసం 96.07 శాతం, గ్రూప్ క్లెయిమ్ల కోసం 97.37 శాతం, పీఎంజేజేబీవై క్లెయిమ్ల కోసం 96 శాతం స్థిరమైన సెటిల్‌మెంట్ రేషియోలను నిర్వహించిందన్నారు. ఈ పెరుగుదల 2021-22 ఆర్థిక సంవత్సరంలో ప్రారంభమైందని, అప్పటికి ఎస్ యూడీ లైఫ్ వ్యక్తిగత క్లెయిమల కోసం 97.42 శాతం, గ్రూప్ క్లెయిమ్ల కోసం 97.95 శాతం, పీఎంజేజేబీవై క్లెయిమ్ల కోసం అద్భుతమైన 98.26 శాతం సెటిల్‌మెంట్ రేషియోను సాధించిందన్నారు. క్లెయిమ్ సెటిల్‌మెంట్ రేషియోలను నిరంతరం పెంచుకుంటూ, ఎస్ యూడీ లైఫ్ తన కార్యనిర్వహణలో శిక్షిష్టమైన పనితీరు కనబరుస్తూ ముందుకు సాగుతున్నట్టు చెప్పారు...




### ఈ ఆర్థిక సంవత్సరం కోసం గోద్రేజ్ జెర్సీ కొత్త వ్యూహం

**విజయవాడ మేజర్ న్యూస్ :** దక్షిణాది పాడి పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న గోద్రేజ్ జెర్సీ, 2026 ఆర్థిక సంవత్సరం కోసం దాని సరికొత్త 3బై3 లీప్‌ఫ్రాగ్ వ్యూహాన్ని ఆవిష్కరించింది. ఈ ముందస్తు ఆలోచనాత్మక చొరవ కంపెనీ ఉత్పత్తి శ్రేణిని విస్తరించడం, విస్తృత స్థాయిలో మార్కెట్‌లోకి చొచ్చుకుపోవడాన్ని ప్రోత్సహించడం, నిరంతర ఆవిష్కరణల ద్వారా వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరచాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. బాదం మిల్క్, పనీర్, పెరుగు అనే మూడు ప్రధాన ఉత్పత్తులపై దృష్టి సారించడం ద్వారా గోద్రేజ్ జెర్సీ పాల విలువ ఆధారిత పోర్ట్‌ఫోలియోలో ఆధిపత్య శక్తిగా ఎదిగేందుకు తన ప్రయత్నాలను ముమ్మరం చేసుకుంటోంది. మరిన్ని ఎక్కువ నివాసాలకు చేరడం, మార్కెట్ విస్తరణ, ఉత్పత్తి ఆవిష్కరణ అనే మూడు ప్రాథమిక లక్ష్యాలతో ఈ వ్యూహాన్ని అమలు చేస్తామని గోద్రేజ్ జెర్సీ సీఈఓ భూపేంద్ర సూరి తెలిపారు.

### శామ్‌సంగ్ బెస్పోక్ ఏఐ డిజిటల్ ఉపకరణాలపై ప్రత్యేక పండుగ ఆఫర్లు




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశపు అగ్రగామి వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్.. ఉగాది, గుడి పాడ్వా, ఈద్ పండుగలను ప్రత్యేక ఆఫర్లతో జరుపుకుంటోంది. ఏఐ ఆధారిత రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషిన్లు, ఎయిర్ కండిషనర్లు, మైక్రోవేవ్‌లు ఇప్పుడు అద్భుతమైన డీల్స్‌తో అందుబాటులో ఉన్నాయి. శ్రేయస్సు, కొత్త ప్రారంభాలను స్వాగతించడానికి సిద్ధమవుతున్న ఈ తరుణంలో, మీ ఇంటిని స్మార్ట్, మరింత కనెక్ట్ చేయ బడిన ఉపకరణాలతో నవీకరించుకోవడానికి ఇది ఉత్తమ సమయం. ఈ పరిమిత కాలపు ఆఫర్లు ఈ నెల 31 వరకు మాత్రమే అందుబాటులో ఉన్నాయి.

### బండ్రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు మార్చి 24 మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ తండ్రి హఠాన్మరణం చెందగా పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆయన పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ తో కలిసి ఆయన మచిలీపట్నంలోని రామకృష్ణ స్వగృహానికి వెళ్లారు. అక్కడ రామకృష్ణ తండ్రి మృతదేహానికి నివాళులర్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కోనేరుసెంటరులో చలివేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** వేసవి దృష్ట్యా బాటసారుల దప్పిక తీర్చేందుకు మచిలీపట్నం కోనేరుసెంటర్ లో నగర పాలక సంస్థ అధికారులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించడం జరిగింది. మచిలీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ బండి రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ బాపిరాజుతో కలిసి బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు.

## ప్రతి ఇంటికీ మూడు రకాల చెత్తబుట్టల పంపిణీ



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** ప్రతి ఇంటికి మూడు రకాల చెత్త బుట్టలను అందిస్తున్నామని, తడి, పొడి, హానికర చెత్తలను వేర్వేరుగా సేకరణ సిబ్బందికి అందించాలని గృహిణులను గుడ్లవల్లేరు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు కోరారు. రెండవ రోజు సోమవారం పంచాయతీ సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్ళి చెత్త బుట్టలను అందిస్తూ చెత్త నిర్వహణపై అవగాహన చేస్తున్నారు. గుడ్లవల్లేరు సంపద తయారీ కేంద్రంను ప్రత్యేకాధికారి, ఎంపిడిఓ టి.విజయసారధి పరిశీలించి, వానపాములతో తయారు చేస్తున్న వర్మీ కంపోస్టుపై పలు సూచనలు చేసారు. ఎంపిడిఓ వెంట కార్యదర్శి నరసింహారావు, సచివాలయ సిబ్బంది సుస్మిత, మౌనికలు, చెత్త బుట్టల పంపిణీలో పంచాయతీ సిబ్బంది శ్రీనివాసరావు, నాగరాజు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## లక్షణాలు సకాలంలో గుర్తిస్తే టి.బి నియంత్రించడం సులభం




**గుడివాడ, మేజర్ న్యూస్ :** టి.బి లక్షణాలు సకాలంలో గుర్తిస్తే నియంత్రించడం సులభతరం అవుతుందని ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ ఇందిరా దేవి సూచించారు. ప్రపంచం క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని గుడివాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ టీ.బీ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన ర్యాలీని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ ఇందిరా దేవి ప్రారంభించారు. ముందుగా టీబి బాధితులకు పౌష్టికాహార కిట్లను అందచేశారు. టీబి సోకినవారికి ప్రభుత్వం ఆస్పత్రుల ద్వారా ఉచితంగా మందులు అందిస్తుందని, దేశంలో టీబీ నియంత్రణ దిశగా ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు ఎంతో సత్ఫలితాలను ఇచ్చాయని ఇందిరా దేవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వైద్యులు కృష్ణ దొర, అనురాధ, డేవిడ్ విల్సన్, టి.బి సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ ఆరోగ్యం, ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షుడు ఫరీద్ భాష తదితరులు పాల్గొన్నారు.

## పి 4 సర్వే పారదర్శకంగా నిర్వహించాం..



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పి 4 సర్వే పారదర్శకంగా నిర్వహించామని అభ్యంతరాలు ఏమైనా ఉంటే స్వీకరించి పరిష్కరిస్తున్నామని కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ అన్నారు. కానూరు పంచాయతీలో పి 4 సమగ్ర సర్వే పై ప్రజల నుండి అభ్యంతరాలను స్వీకరించారు.పి 4 సమగ్ర సర్వే గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో పి 4 సర్వే పై గోపు సత్యనారాయణ ప్రజలకు అవగాహన కల్పించారు. ఇటీవల కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి 4 సర్వేలో గల అభ్యంతరాల నిమిత్తం వచ్చిన 100 పేర్లను తెలియజేశారు.ఈ సర్వే అయిదు అంశాలపై నిర్వహించారు. కుటుంబంలో సంపాదించేవారు ఉన్నారా? లేరా? మంచినీరు సరఫరా అందుబాటులో ఉందా? లేదా? బ్యాంకు ఖాతా ఉందా? లేదా? వంట గ్యాస్, విద్యుత్ సరఫరా ఉందా? లేదా? మొదలగు అంశాలను చర్చిం చడం జరిగింది.ఈ గ్రామ సభ లో జనసేన పార్టీ ఇంచార్జి డి. మహేష్, సెక్రెటరీ వెంకటేశ్వర రావు, బొమ్మిడి ఏడుకొండలు, జొన్నల వెంకటేశ్వర రావు, సచివాలయ సిబ్బంది,ఏ ఎన్ ఎమ్, ఆశా వర్కర్స్,వెలుగు బుక్ కీపర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బండ్రెడ్డి రామారావు అంతిమయాత్రలో బండి రామకృష్ణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామ్ తండ్రి రామారావు అంతిమయాత్రలో జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ, జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు, మండల పార్టీ అధ్యక్షులు గల్లాతిమోతి, జనసేన పార్టీ నాయకులు మాదివాడరాము, మహమ్మద్ సమీర్, శాయనశివయ్య, మంత్రి పృధ్వి, కోలపల్లి గణేష్, కోటి, బండి కరుణాకర్, యాదర శ్రీను జనసేన పార్టీ వివిధ నియోజకవర్గాల ఇన్చార్జిలు రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులు జనసేన పార్టీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ వనరులు, మౌలిక సదుపాయాలున్న మంచి కళాశాల







**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరులోని వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో 15వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వార్షికోత్సవానికి కృష్ణా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. రాంజీ ముఖ్య అతిథిగా, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మణరావు, కో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వి. రామకృష్ణ, ప్రెసిడెంట్ వి. సుబ్బారావు, ఎకాడమిక్ టాపర్ కె. హర్షిత వేదికను అలంకరించారు. పి తన్మయి, రోహిణి ప్రియల సంప్రదాయ నాట్య ప్రదర్శనతో ఆహ్వానించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ వార్షిక నివేదికను అందించారు. ముఖ్యఅతిథి మాట్లాడుతూ ఒక కళాశాల ఉత్తమ విద్యను అందించాలంటే అధ్యాపకులు, ఇతర మానవ వనరులతో పాటు మౌలిక సదుపాయాలు ఎంతో అవసరమని అవి ఈ కళాశాలకు మంచి స్థాయిలో ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తరగతి సమయంలో పూర్తిగా శ్రద్ధ పెట్టి తమ మనసును, ఆలోచన కేంద్రీకరించాల్సిన అవసరం ఉందని సూచించారు. దేశం అన్ని రంగాలలో డిజిటల్ ఆటోమేషన్ వైపు అడుగులు వేస్తుందని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మిషన్ లెర్నింగ్, ఇతర డిజిటల్ టూల్స్ పై అవగాహన పెంచాలని ప్రిన్సిపాల్ ను కోరారు. పూర్వ విద్యార్థులంతా వారి అనుభవాలను జయాపజయాలను నేర్చుకున్న పాఠాలను నేటి విద్యార్థులకు వివరించాలని తెలిపారు. విద్యార్థులంతా సేవా దృక్పథాన్ని అలవాటు చేసుకుని, విజ్ఞానాన్ని వినియోగించి చుట్టూ ఉన్న సమాజానికి చేయూత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి ఎస్ సాయినాథ్ జ్ఞాపకార్థంగా వారి తల్లిదండ్రులు బి ఫార్మసీ నాలుగు సంవత్సరాల ఎకడమిక్ టాపర్ ఎం నమితకి పదివేల రూపాయల నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రం అందించారు. అనంతరం ఎకడమిక్ టాపర్స్ కు, ఆటల పోటీలలో విజేతలకు ప్రశంసా పత్రం, మెమెంటో బహుకరించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టరేట్ డిగ్రీ పొందిన అధ్యాపకులు డాక్టర్ ఏ సాయిదాత్రి, డాక్టర్ వి రజని లను సత్కరించారు. ముఖ్యఅతిథిని మెమెంటో బహుకరించి సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు మానస భరతనాట్యంతో మొదలై, జె కాంక్ష, పి తన్మయి ల నృత్య ప్రదర్శన, టీ ఝాన్సీ బృంద నృత్యం, పవన్ అండ్ కావ్య పాత మధురాల నృత్యం, ప్రదర్శించారు. ఫర్హీన, జయశ్రీ నృత్యం, దేవేంద్రనాథ్ స్కిట్, ఎస్ లావణ్య నృత్యాలు అందరిలోనూ ఉత్సాహం నింపేలా అద్భుత ప్రదర్శనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ జి ఈ సి కళాశాల నుండి డాక్టర్ పి రవీంద్రబాబు, డాక్టర్ బి కరుణ కుమార్, డాక్టర్ పి కోదండరామారావు, డాక్టర్ ఎం కామరాజు, పాలిటెక్నిక్ కళాశాల నుండి డాక్టర్ ఎన్ రాజశేఖర్, జీవివి సత్యనారాయణ, ఏ ఏ ఎన్ ఎం వివి ఆర్ ఎస్ ఆర్ పాఠశాల నుండి ఎస్ లీల, జీ సత్య బాబు పాల్గొన్నారు. వీరితోపాటు వార్షికోత్సవ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ కే అమీనాభి అధ్యాపకులు డాక్టర్ పి రవీష, డాక్టర్ టి ప్రశాంతి, డాక్టర్ టి బాలకృష్ణ, బి సత్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ అభివృద్ధికి చెరగని ముద్ర వేసింది రావి శోభనాద్రి చౌదరే

**గుడివాడ, మేజర్ న్యూస్ :** రాజకీయ పితామహుడు, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ రావి శోభనాద్రి చౌదరికి గుడివాడ చరిత్రలో ప్రత్యేక స్థానం ఉంటుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో స్వర్గీయ రావి శోభనాద్రి చౌదరి జయంతి వేడుకలను సోమవారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా రావి చిత్రపటానికి ఎమ్మెల్యే రాము కూటమి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన నాటి నుండి అన్న ఎన్టీఆర్ కు సన్నిహితంగా ఉన్న రావి సోభనాద్రి చౌదరి ఆయన బాటలో నడుస్తూ గుడివాడ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. గుడివాడలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్, సెంట్రల్ లైటింగ్, పశువుల హాస్పిటల్ నిర్మాణం, అర్బన్ బ్యాంక్ అభివృద్ధి ఇలా గుడివాడ నియోజకవర్గ అభివృద్ధికి శోభనాద్రి చౌదరి చేసిన సేవలు ఎనలేనివని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, సీనియా టిడిపి



నాయకులు లింగం ప్రసాద్, చేకూరి జగన్మోహన్రావు, జనసేన జిల్లా కార్యదర్శి పేర్ని జగన్, నియోజకవర్గ పరిధిలోని టిడిపి నాయకులు రెడ్డి అప్పారావు, సాంబయ్య, కొడాలి రాజా, పొట్లూరి రవి, అంజిరెడ్డి, వసంతవాడ దుర్గారావు, సింగవరపు ప్రభాకర్, రెడ్డి షణ్ముఖ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నుండి అందే అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రజల నుండి అందే అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు ప్రత్యేక శ్రద్ధ వహించి సానుకూలంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డి ఆర్ ఓ కే చంద్రశేఖర రావు, కేఆర్ఆర్సి ఎస్డిసి శ్రీదేవిలతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహించి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.జిల్లా కలెక్టర్ అర్జీదారుల సమస్యలను ఎంతో ఓపికగా ఆలకించి సంబంధిత అధికారులను పిలిపించి సకాలంలో పరిష్కరించాలని సూచించారు.ఇప్పటివరకు 19,839 అర్జీలు అందగా అందులో ఇంకనూ 2,235 అర్జీలు పెండింగ్లో ఉన్నాయని వాటన్నిటినీ కూడా సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలన్నారు. జిల్లా అధికారులు వారి కార్యాలయంలో పనిచేయుచు న్న సిబ్బంది అందరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉద్యోగుల ఆరోగ్య పథకం ( ఈహెచ్ ఎస్) లో పేర్లు నమోదు చేయించి కార్డులు పొందేలా కృషి చేయాలని అన్నారు. సమాజ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐ ఆర్ సి ఎస్ )లో సభ్యులుగా చేరి ఇతరులను కూడా చేర్పించాలన్నారు. జిల్లా అధికారులు ఎవరైనా మీకోసం కార్యక్రమానికి రాలేక పోతున్నట్లయితే ముందుగా తన అనుమతి తప్పనిసరిగా పొందాలన్నారు. ఈ కార్యక్రమానికి హాజరుకాని అధికారులకు కారణాలు తెలపాలని షో కాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. మీకోసం సమావేశం మందిరంలో కొందరు అర్జీదారులు అనవసరంగా గొడవలు సృష్టిస్తున్న దృష్ట్యా వచ్చే సోమవారానికి సీసీ కెమెరాలతో పాటు ఆడియో ఏర్పాటు చేయాలని కలెక్టర్ డిఆర్వో కు సూచించారు. కలెక్టరేట్లో మొత్తం 183 అర్జీలు అందాయి.అనంతరం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించనున్న కలెక్టర్ల కాన్ఫరెన్స్ కు సంబంధించి వివిధ ప్రభుత్వ శాఖల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిసిఈఓ కన్నమనాయుడు, డి ఎస్ ఓ పార్వతి, డ్వామా,డిఆర్డిఏ పీడీలు శివప్రసాద్, హరిహరనాథ్, డిఎంహెచ్వో డాక్టర్ శర్మిష్ట, జిల్లా వ్యవసాయ అధికారి మనోహర్, పంచాయతీరాజ్ ఎస్.ఈ. రమణ రావు, ఆర్డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బి ఈఈ లు నటరాజు, లోకేష్, ఎల్ డి ఎం రవీంద్రారెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

## గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడంతో... గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడ్లవల్లేరు మండలం కౌతవరం గ్రామంలో ఎమ్మెల్యే రాము పర్యటించారు. ఈ సందర్భంగా 48 లక్షల నిధులతో మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో జరగనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాము భూమి పూజ నిర్వహించే శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాము.... ప్రజా వేదిక నిర్వహించి ప్రజల నుండి సమస్యల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన 9 నెలల వ్యవధిలోని నియోజకవర్గ వ్యాప్తంగా కోట్లాది రూపాయలు అభివృద్ధి పనులు జరిగాయన్నారు. రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతాయని... గుడివాడ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్న సీఎం చంద్రబాబు... డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్... మంత్రి లోకేష్ లకు ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ మట్టా ప్రసాద్, మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, టిడిపి నాయకులు వల్లభనేని బాబురావు, మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, వడ్లమూడి యుగేంద్రరావు,ఈడే కృష్ణారావు, తూము పద్మజ, చిట్టి బొమ్మ నరసింహ రావు, పరసా పోతురాజు, మరీదు నాగలక్ష్మి, అట్లూరి ప్రసాద్, కొడాలి రామరాజు, అడుసుమిల్లి శివ రాజేష్, ఆంజనేయులు, కాగిత నరేంద్ర, చిట్టిబొమ్మ రాజు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ఈడే మోహన్, మద్దాల జ్యోతి బాబు, బొర్రా నాగేశ్వరరావు, కంచర్ల ప్రకాష్, పిచ్చయ్య, జనసేన నాయకులు తూము వెంకటరత్నం, పలువురు కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# కూటమి మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం

## ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ, మార్చి 24, మేజర్ న్యూస్:** పట్టణం బాబు జగజీవన్ రామ్ హాల్‌లో సోమవారం నాడు జరిగిన నందిగామ మునిసిపల్ బడ్జెట్ సమావేశమునకు మునిసిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కమిషనర్ రమణబాబు, కూటమి కౌన్సిలర్లతో కలిసి ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 2025 -26 సంవత్సరానికి మున్సిపల్ ఆదాయం 12 కోట్ల 84 లక్షలు గా చూపించారు. సాధారణ ఖర్చులు 12 కోట్ల ఐదులక్షలుగా పేర్కొనగా మిగులు మొత్తం 79 లక్షల రూపాయలుగా చూపిస్తూ బడ్జెట్ ను ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతోపాటు 2024- 25 సంవత్సరానికి సవరించిన బడ్జెట్ అంచనాలను కౌన్సిల్లో పెట్టగా సభ్యులు ఆమోదించారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే, తంగిరాల సౌమ్య మాట్లాడుతూ





నందిగామ పట్టణాభివృద్ధికి కూటమి ప్రభుత్వం వచ్చిన తొమ్మిది నెలలోనే ఐదు కోట్ల రూపాయల కేటాయించామన్నారు. ఈ నిధులతో సిమెంట్ రోడ్లు డ్రైన్లు నిర్మించినట్లు చెప్పారు. దీంతోపాటు తాగునీటి సమస్యకు నిధులు కేటాయించగా చాలావరకు పనులు జరిగాయని చెప్పారు. పట్టణ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. నందిగామకు గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో శాశ్వతం మంచినీటి పథకానికి 86 కోట్ల రూపాయలు మంజూరయ్యా అని తెలిపారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక ఈ పనులు ప్రారంభించకపోవడం వలన పథకం రద్దయిందని తెలిపారు. తిరిగి కుటమి ప్రభుత్వం రాగానే 89 కోట్లతో అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి పంపగా వెంటనే ఆమోదించారని తెలిపారు. 2028 కల్లా శాశ్వత మంచినీటి పథకాన్ని పూర్తి చేసి కృష్ణానది నీటిని నందిగామ లో ప్రతి ఇంటికి సరఫరా చేస్తామని చెప్పారు. చేసిన అభివృద్ధి పనులపై ఆయా వార్డుల్లో ఫ్లెక్సీలు ద్వారా డిస్ప్లే చేస్తామన్నారు.

### రూ. 101 నుంచి ప్రారంభమయ్యే వి ప్యాక్‌లతో నాన్-స్టాప్ క్రికెట్

**విజయవాడ మేజర్ న్యూస్ :** టీ20 లీగ్ లో తలపడే జట్ల మధ్య మ్యాచ్ స్ట్రీమింగ్ ను నిరాటంకంగా వీక్షించాలంటే వేగవంతమైన, తగినంత డేటా అవసరమవుతుంది. ఇప్పుడు వి ప్రీపెయిడ్ కస్టమర్లు అసామాన్యమైన డేటా అనుభూతి, జియో హాట్ స్టార్ బండిల్డ్ ఫ్రీ సబ్స్క్రిప్షన్‌తో ఈ మ్యాచ్ లను ప్రతిక్షణం ఆస్వాదించవచ్చు. ప్రస్తుత సీజన్ కోసం వి ప్రత్యేకంగా మూడు కొత్త రీచార్జిలను ఆవిష్కరించింది. రూ. 101 రీచార్జ్ తో ఇది 5 జీబీ డేటాతో పాటు మూడు నెలల పాటు జియో హాట్ స్టార్ (మొబైల్) సబ్స్క్రిప్షన్ అందిస్తుంది. రూ. 399 రీచార్జితో అన్ లిమిటెడ్ కాల్స్, మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు అన్ లిమిటెడ్ డేటా, అదనంగా 2 జీబీ డైలీ డేటా, జియోహాట్ స్టార్ మొబైల్ సబ్స్క్రిప్షన్, 28 రోజుల వేలిడిటీ లభిస్తాయి. రూ. 239 రీచార్జితో అన్ లిమిటెడ్ కాల్స్, 2 జీబీ డేటా, జియోహాట్ స్టార్ మొబైల్ సబ్స్క్రిప్షన్, 28 రోజుల వేలిడిటీ డేటా ప్రయోజనాలతో పాటు జియోహాట్ స్టార్ సబ్స్క్రిప్షన్ లభిస్తుంది.

# అత్యంత ప్రమాదకరమైన క్షయ వ్యాధిని నిర్మూలిద్దాం

### గన్నవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఇన్చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీదేవి




**గన్నవరం, మార్చి 24, మేజర్ న్యూస్ :** ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ఈ వ్యాధిని మన దేశం నుండి తరిమి వేయాలని స్థానిక గన్నవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఇన్చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ.. ఈ వ్యాధి అత్యంత ప్రమాదకరమైన అంటూ వ్యాధి అని ఈ వ్యాధి వలన ప్రతి మూడు నిమిషాలకు ఇద్దరు చొప్పున మరణిస్తున్నారని ప్రపంచంలో మన దేశం ఐదో స్థానంలో ఉన్నామని పేర్కొన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు రెండు వారాలకు మించి దగ్గు, రెండు వారాలకు మించి జ్వరం ఆకలి మందగించడం బరువు తగ్గటం, చాతిలో నొప్పి, ఒక్కొక్కసారి దగ్గినప్పుడు కఫంలో రక్తం పడటం ఉంటాయని తెలిపారు. ఈ వ్యాధిగ్రస్తులు దగ్గినప్పుడు వచ్చిన తుంపర్ల ద్వారా గాలి ద్వారా ఇంకొకరికి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి వ్యక్తి మంచి పోషక ఆహారం విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే ఈ వ్యాధి దరి చేరదని తెలిపారు. ధూమపానం, మద్యపానం, డయాబెటిక్స్, హెచ్ఐవి సోకిన వారికి వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉండటం వల్ల ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉంటుంది. ఏ వ్యక్తికైనా పై లక్షణాలు ఏది ఉన్న కళ్లె పరీక్ష ద్వారా నిర్ధారణ చేసుకొని ఆరు నెలల చికిత్స ద్వారా పూర్తిగా నియంత్రించవచ్చని తెలిపారు.

మన ప్రియతమ ప్రధానమంత్రి ఈ వ్యాధిని 2025 కల్లా మన దేశం నుండి నిర్మూలించాలని అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్, ట్యూబర్క్యులోసిస్ ప్రివెన్ టు థెరపీ టిపిటి ద్వారా ఈ వ్యాధి నిర్మించాలని ఈ వ్యాధిగ్రస్తులకు ఆరు నెలలు చికిత్స తో పాటు నెలకు 1000 చొప్పున ఆరు నెలల పాటు నిక్షే పోషణ యోజన ఎన్ పి వై భారత ప్రభుత్వం అందిస్తుందని తెలియపరిచారు. " ఎస్ వీ కెన్ ఎండ్ టీబీ అనే నినాదంతో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రేచల్, శాస్త్రి, గన్నవరం టీబి యూనిట్ వి సాంబశివరావు, టీబి సూపర్వైజర్ రఘు, ఎల్ టి రాధాకృష్ణ, అమూల్య ఐసిటిసి సిబ్బంది, మూడు మండలాల సిహెచ్‌ఓలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



### ఎస్సీ వర్గీకరణ రద్దు చేసే వరకు ఉద్యమిస్తాం

#### మాలల సంక్షేమ అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెన్నెం సుధాకర్

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ రద్దు చేసే వరకు ఉద్యమిస్తామని మాలల సంక్షేమ అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెన్నెం సుధాకర్ స్పష్టం చేశారు. సోమవారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తుందని విమర్శించారు. ఎస్సి వర్గీకరణ ఆర్టికల్ 341 ప్రకారం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉదహరించారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు బాధాకరమన్నారు. అందుకు తగ్గ ఫలితం కూటమి ప్రభుత్వం అనుభవించక తప్పదని హెచ్చరించారు. వర్గీకరణను మాలల సంక్షేమ అభివృద్ధి సంఘం ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకునేది లేదని అవసరమైతే ప్రాణ త్యాగానికి కూడా వెనుకడబోమని ఆయన స్పష్టం చేశారు. అశాస్త్రీయం గా చేసిన ఎస్సి వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నాగేల్ల కరుణాకర్, పల్లోలి ఓబులేసు, ఎస్ లింగం, పసల పెద్ద వెంకటేశ్వర్లు, గుర్రం సామెల్, మేకల యేసు, మాసి సాగర్, ఉప్పల కాశీ, సింహం రత్నమయ్య, కమటం నాగేష్, ఎం.సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

### నివాస స్థలాలకు పట్టాలు అందజేయాలని ఆర్డీవోకు వినతి



**నందిగామ, మార్చి 24, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని 18 వ వార్డులో గత 23 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న పేదల ఇళ్ల స్థలాలకి పట్టాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి బాలకృష్ణకి అర్జీ అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నందిగామ కార్యదర్శి కె.గోపాల్, జి గోపి నాయక్, జంగా దామోదర్, బచ్చలకూరి లాజర్, పాల్గొన్నారు.

### ఏరియా హాస్పిటల్‌లో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం



**నందిగామ, మార్చి 24, మేజర్ న్యూస్:** ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా నందిగామ ఏరియా హాస్పిటల్‌లో చైర్మన్ వేపూరి నాగేశ్వరావు ఆధ్వర్యంలో టీ.బి డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ చైర్మన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారముతో 2030 లోపు భారతదేశము నుంచి క్షయ రోగాన్ని తరిమికొడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో టీ.బి డిపార్ట్మెంట్ వారు పేషెంట్స్ కు ఉచితంగా టీ.బి మందులు ఫుడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

### సుబ్బారెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**పామర్రు మార్చి 24 మేజర్ న్యూస్ :** పామర్రు టౌన్‌లో బొమ్మారెడ్డి సుబ్బారెడ్డి అకాల మరణం చెందగా సోమవారం స్థానిక శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా ఆయన పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జనసేనపార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ తో కలిసి ఈ సందర్భంగా సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నయరున్నీసా బేగం అంతిమయాత్రలో ఎమ్మెల్యే



**పమిడిముక్కల మార్చి 24 మేజర్ న్యూస్ :** పమిడి ముక్కల మండలం అలినఖి పాలెం గ్రామంలో తెలుగు దేశంపార్టీ నాయకులు మీర్జా అబ్బాస్ అలీ తల్లి నయరున్నీసా బేగం అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక మసీదులో జరిపిన ప్రత్యేక నమాజు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అంతిమయాత్రలో కూడా ఆయన పాల్గొని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, నాయకులు జక్కా శ్రీనివాసరావు, ఘంటా సురేష్, మైనేని నరేంద్ర, ముస్లిం మత పెద్దలు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వ్యోమగామి సునీత విలియమ్స్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా బోధించాలి

### సామాజికవేత్త కర్లపాటి



**జగ్గయ్యపేట మార్చి 24 మేజర్ న్యూస్ :** ప్రఖ్యాత వ్యోమగామి సునీతా విలియమ్స్ జీవిత చరిత్రను పాఠశాల, కళాశాల స్థాయిలో పాఠ్యాంశాల్లో ఒక పాఠంగా చేర్చాలనీ కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాస రావు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు ఈమెయిల్, వాట్సాప్ ద్వారా తెలియజేసినట్లు ఆయన పేర్కొన్నారు. సునీతా విలియమ్స్ తన మూలాల నుండి అంతరిక్ష పరిశోధనలో సాధించిన విజయాల వరకు ఆమె చేసిన అద్భుతమైన ప్రయాణం, సంకల్పం, కృషి, అభిరుచికి ప్రకాశవంతమైన ఉదాహరణగా పనిచేస్తుందనీ, ఆమె కథ విద్యార్థులను ముఖ్యంగా యువతులను సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణితం లో కెరీర్‌లను కొనసాగించడానికి ప్రేరేపిస్తుందన్నారు. విద్యా పాఠ్యాంశాల్లో ఆమె జీవిత చరిత్రను చేర్చడం వల్ల పలు ప్రయోజనాలు కలుగుతాయి అన్నారు. అంతరిక్ష పరిశోధన, అన్ని రంగాలలో ఉత్సుకత, ఆసక్తిని పెంపొందించవచ్చని, విద్యార్థులు అనుకరించడానికి ఒక రోల్ మోడల్‌ను అందించిన వారమవుతామని తెలిపారు.సునీతా విలియమ్స్ జీవిత చరిత్రను ఒక పాఠంగా చేర్చడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రిని తన లేఖలో కోరినట్లుగా తెలిపారు.

### పాఠశాలలో విద్యతోపాటు

## మౌలిక వసతులు కూడా కీలకమే..



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పాఠశాలల్లో విద్యుత్ తో పాటు మౌలిక సదుపాయాలు కూడా కీలకమే అని ఇండియన్ బ్యాంక్ మేనేజర్ రవితేజ అన్నారు శ్రీ విజ్ఞాన్ విహార్ పాఠశాలలో హైదరాబాద్ జయప్రద ఫౌండేషన్ వారి సహకారంతో ఏర్పాటుచేసిన 250 లీటర్ల ఆర్వో వాటర్ ప్లాంట్ క్యూరీ ఫై వాటర్ ను సోమవారం రవితేజ ప్రారంభించి మాట్లాడారు. పాఠశాలలను కొన్ని తరగతి గదులను సందర్శించి నేటి తరం అందించవలసిన విలువలు, సంస్కారంతో కూడిన విద్యార్థులకు అందిస్తున్న సమాజం నుండి కచ్చితంగా సహకారం అందుతుందని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యుత్ తో పాటుగానే మౌలిక సదుపాయాలను కూడా కల్పించాలని మౌలిక సదుపాయాలు కీలకం అని అన్నారు. ఈసందర్భంగా జయప్రద ఫౌండేషన్ హైదరాబాద్ వారిని రవితేజ అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ నాగ సూర్య తేజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పాఠశాల ఆచార్య బృందం తదితరులు పాల్గొన్నారు

## నేడు మండల పరిషత్ సమావేశం

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కోట విజయ రాధిక అధ్యక్షతన మంగళవారం మధ్యాహ్నం రెండున్నర గంటలకు జరుగుతుందని ఎంపీడీవో ఎవి.రమణ తెలిపారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ శాఖల అధికారులు సమావేశానికి హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# మీకోసం కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు ప్రథమ ప్రాధాన్యత





### జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలను స్పష్టంగా తెలుసుకొని వాటిని చట్టపరిధిలో విచారించి న్యాయం అందించడానికి కృష్ణా జిల్లా పోలీస్ శాఖ సిద్ధంగా ఉంటుందని ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు అన్నారు. ఎస్పి తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి. నాయుడు ఫిర్యాదులను స్వీకరించారు. సోమవారం మీకోసం కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి, వారి సమస్యను విని, సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసి, వారి సమస్యను పరిష్కరించాలని సూచించారు.నడవలేని స్థితిలో ఉన్న వారికి సహాయం కోసం వీల్ చైర్లను ఏర్పాటు చేసి, సహాయకారిగా సిబ్బందిని నియమించారు.అంతేకాక సబ్ డివిజన్ పరిధిలో సర్కిల్ పరిధిలో, స్టేషన్ పరిధిలో కూడా మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించాలని, సమస్యతో వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి, వారి సమస్యలను పూర్తిగా విని, చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులకు సిబ్బంది సహాయం చేసి ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు.సమస్య తీవ్రత ఎలా ఉన్నా చట్ట పరిధిలో పూర్తిస్థాయి విచారణ జరిపి నిర్ణీత గడువు లోపల పరిష్కారం అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని, సమస్యను గూర్చి చింతించకుండా ధైర్యంగా వచ్చి ఫిర్యాదు చేసి పరిష్కారం పొందవచ్చని ఎస్పీ ఫిర్యాదుదారులకు భరోసా కల్పించారు. మొత్తం ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భార్యాభర్తల మధ్య విభేదాలు, ఆస్తి తగాదాలు, ఉద్యోగ మోసాలు, ఆర్థికపరమైన సమస్యలు, ఇతరత్రా ఫిర్యాదులు మొత్తం 37 ఫిర్యాదులు మీకోసం కార్యక్రమంలో స్వీకరించారు.




## క్షయ వ్యాధి నివారణ పై అవగాహన సదస్సు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** వ్యక్తిగత పరిశుభ్రత తోనే క్షయ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉంటే వ్యాధి నివారించుకోవచ్చునని అవనిగడ్డ ఏరియా ప్రభుత్వ వైద్యశాల ఇన్చార్జి సూపరిండెంట్ డాక్టర్ సురేంద్ర తెలిపారు సోమవారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహించారు. క్షయవ్యాధి కి ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సుమంత్ మాట్లాడుతూ క్షయ వ్యాధి ఊపిరితిత్తులకే కాకుండా మానవ శరీరంలో వివిధ అవయవాలకు సోకే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని కోరారు. ఇందుకోసం క్షయ వ్యాధి నివారణకు క్రమం తప్పకుండా మందులు వాడాలని ఇది ప్రభుత్వ వైద్యశాలల్లో ఉచితంగా మందులు అందజేస్తున్న అందరూ వాటిని వాడడం ద్వారా వ్యాధి నివారించుకోవచ్చు అని డాక్టర్ శ్రావణి తెలిపారు. టీ బి సూపర్వైజర్ శ్రీనివాస్ క్షయ వ్యాధి పట్ల అవగాహన కల్పించి టీ బి నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ తారక రామారావు 18 మంది రోగులకు ఉచితంగా పౌష్టికాహారాన్ని అందజేశారు టీవీ రోగులకు అవగాహన కలిగించేందుకు ప్లే కార్డుతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్ సిస్టర్ మంజుల ల్యాబ్ టెక్నీషియన్ మూర్తి సామాజిక ఆరోగ్య కేంద్రం ఉద్యోగులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రంగా మరి ఒకరికి స్వల్పంగా గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం మధ్యాహ్నం అవనిగడ్డ నాగాయలంక ప్రధాన రహదారిలో గుడివాక వారి పాలెం వేకనూరు మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు గాయాల పాలయ్యారు. నాగాయలంకకు చెందిన నాగ బాజీ బాబు అవనిగడ్డ నుండి స్కూటీపై నాగాయలంక వెళుతున్న తరుణంలో ఉమ్మడి పలనాడు జిల్లా పిడుగురాళ్ల కు చెందిన మెడికల్ రిప్రజెంటివ్ అన్నపురెడ్డి గోపాల్ నాగాయలంక నుండి అవనిగడ్డకు పల్సర్ ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఎదురెదురు ఢీకొనడంతో నాగ బాజీ బాబుకు తలకు తీవ్ర గాయాలు కాగా అన్నపురెడ్డి గోపాల్కు స్వల్ప గాయాలు అయ్యాయి. 108 లో రవితేజని ప్రభుత్వ వైద్యశాలకి తరలించగా ప్రాథమిక చికిత్స నిర్వహించగా నాగ బాజీ బాబా పరిస్థితి విషమించడంతో విజయవాడకు తరలించారు. స్వల్ప గాయాలు అయినా గోపాల్ అవనిగడ్డలోని చికిత్స పొందుతున్నాడు ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ ఘాతుకంతో జూనియర్ లైన్‌మన్‌కు తీవ్ర గాయాలు



**పెడన మేజర్ న్యూస్:** మండల పరిధి పెనుమల్లిలో విద్యుత్ ఘాతుకంతో జూనియర్ లైన్‌మన్ గోపాలరావు తీవ్ర గాయాలపాలయ్యారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, గ్రామంలో విద్యుత్ సమస్య ఏర్పడగా ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తూ విద్యుత్ ప్రవాహం రివర్స్ అవడంతో దీంతో లైన్‌మన్ గోపాలరావు తీవ్రంగా దెబ్బతిన్నారు. ఈ ఘటనలో ఆయన కుడికాలు, ఎడమ చెవి పూర్తిగా దెబ్బతినగా, మిగిలిన శరీర భాగాల్లో కూడా తీవ్ర గాయాలయ్యాయి. తక్షణమే గాయపడిన గోపాలరావును స్థానికులు మచిలీపట్నం ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్స కోసం విజయవాడలోని కామినేని ఆసుపత్రికి తరలించారు. జరిగిన సంఘటనను విద్యుత్ ఉన్నతాధికారులకు తెలియజేశారు.

## కుటుంబ సాధికార కమిటీలతో పార్టీని బలోపేతం కావాలని ఎమ్మెల్యే కాగిత



**పెడన మేజర్ న్యూస్ :** కుటుంబ సాధికార కమిటీలతోనే కూటమి ప్రభుత్వం బలోపేతం కావాలని నియోజవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు సోమవారం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పట్టణ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత మాట్లాడుతూ నియోజకవర్గంలో నా గెలుపు కోసం పోరాడిన నాయకులకు, కార్యకర్తలకు రుణపడి ఉంటానన్నారు.ప్రపంచంలోనే మొట్ట మొదటి సారిగా పార్టీ సభ్యత్వాన్ని ప్రవేశ పెట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. నారా లోకేష్ ఆలోచనతో కార్యకర్తలకు భరోసా కల్పించాలని సభ్యత్వం పొందిన కార్యకర్తకు బీమా సౌకర్యం కల్పించాం అని పేర్కొన్నారు. పేద కార్యకర్తలకు ఆర్థిక సాయం అందించి,కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ కార్యకర్త పార్టీ అధినాయక్వం గా భావిస్తోందని స్పష్టం చేశారు.నియోజకవర్గంలో అన్ని బూత్ లలో కుటుంబ సాధికార కమిటీ లను ఏర్పాటు చేసుకుని ప్రజలకు పార్టీకి వారధిగా పని చేయాలని కార్యకర్తలను కోరారు. ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల అందించే విషయంలో రాజీ లేకుండా అర్హులైన లబ్దిదారులకు అందిస్తాం అని చెప్పారు. చేనేత కార్మికుల త్రిఫ్ట్ ఫండ్ స్కీం బకాయిలను విడుదలకు సంభదిత మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, పార్టీ ఆదేశానుసారం నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేస్తాం అలాగే వారంలో రెండు గ్రామాలు పర్యటించి ఆయా గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, ఆర్జా నగేష్,శలపాటి ప్రసాద్,కునపరెడ్డి వీరబాబు,బొర్రా కాశీ, శీరం ప్రసాద్,హన్ను,గోపు నాగబాబు అన్నం హరీరామకృష్ణ వివిధ హోదాల్లో వున్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ఇరిగేషన్, డ్రైనేజీ, వ్యవసాయ రంగాలకు మహర్దశ





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** జగన్ పాలనలో ఇరిగేషన్ వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో రైతాంగానికి తీవ్ర నష్టం కలిగిందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. సోమవారం అవనిగడ్డ మండలం పులిగడ్డలోని ఇరిగేషన్ శాఖ కార్యాలయం వద్ద జల వనరుల శాఖ ఆధ్వర్యంలో ఇరిగేషన్, డ్రైనేజీ శాఖల అధికారులు, నీటి సంఘాల అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పుట్టి పెరిగిన అంబటి రాంబాబు గత ప్రభుత్వంలో ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఈ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఇప్పటికే ఓఅండ్ఎం, ఫ్లడ్ డ్యామేజ్ రిలీఫ్ ఫండ్, స్టేట్ డిజాస్టర్ మిటిగేషన్ ఫండ్ నిధులు రూ.12 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. వైసీపీ పరిపాలనలో చిల్లులు పడి శిథిలమైన లాక్ గేట్లు కూడా మార్చలేదని, తమ కూటమి ప్రభుత్వంలో దాదాపు అన్ని నూతన లాక్ గేట్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పులిగడ్డ ఆక్విడెక్టును రూ.కోటీ పది లక్షలతో పూర్తిస్థాయిలో ఆధునీకరణ పనులు చేపట్టామని తెలిపారు. నియోజకవర్గంలో మరో ప్రధాన సమస్య అవుట్ ఫాల్ స్లూయీజులను పూర్తిస్థాయిలో పునర్నిర్మాణం చేసేందుకు తాను రూ.38 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేయించి ఇటీవల అసెంబ్లీ సమావేశాలలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా, జల వనరుల శాఖ మంత్రి స్పందిస్తూ నాబార్డ్ ద్వారా గాని, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో కానీ నూతన అవుట్ ఫాల్ స్లూయీజులు నిర్మిస్తామని ప్రకటించారని తెలిపారు. 1960లో సముద్రపు కరకట్ట నిర్మాణానికి పూర్వం నాగాయలంక, కోడూరు మండలాల్లోని చివరి భూములు సముద్రపు నీటితో నిండి ఉండేవని, సముద్రపు కరకట్ట నిర్మాణం తర్వాత నుంచి గత టీడీపీ ప్రభుత్వం వరకు ఎకరానికి 40 బస్తాలు పండిన 5 వేల ఎకరాల సాగు భూమి గత వైసీపీ పరిపాలనలో జరిగిన ఔట్ ఫాల్ స్లూయీజుల నిర్వహణ నిర్లక్ష్యం కారణంగా సాగుకు నోచుకోలేదని తెలిపారు. సముద్ర మట్టాలు క్రమేపి పెరుగుతున్న నేపథ్యంలో తప్పనిసరిగా నూతన ఔట్ ఫాల్ స్లూయీజులను నిర్మించవలసిన ఆవశ్యకత ఉందన్నారు. వైసీపీ పరిపాలనలో కొనసాగిన నిర్లక్ష్యంతో అవనిగడ్డ నియోజకవర్గ రైతాంగం ఎదుర్కొన్న ఇబ్బందులు పరిష్కరించాలని కోరుతూ గత ఐదేళ్లలో తాను ఏయే సమస్యలపై పోరాటం సాగించానో ఆయా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వంలో కృషి చేస్తున్నట్లు తెలిపారు. పులిగడ్డ ఆక్విడెక్టుపై ధర్నా చేస్తామంటే ఎక్కువమంది రైతులు ఆక్విడెక్టు పైకి ఎక్కితే పడిపోతుందని నివేదికలు ఇచ్చి ధర్నాకు అనుమతి ఇవ్వని నాటి పాలకులు ఆక్విడెక్టు అభివృద్ధి మాత్రం మరిచిపోయారన్నారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.కోటి 10 లక్షలతో పులిగడ్డ ఆక్విడెక్టు సమగ్ర అభివృద్ధికి పనులు ప్రారంభించడం తమ మొదటి విజయం అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన సాగునీటి సంఘాలు రైతుల అవసరాలు గుర్తించి ఎప్పటికప్పుడు పనులు చేయిస్తూ రైతును రక్షించే గురుతర బాధ్యత నిర్వహించాయన్నారు. నీటి సంఘాలను వైసీపీ పాలకులు కొనసాగించకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. క్షేత్రస్థాయిలో నీటి సంఘాల ఆవశ్యకతను గుర్తించి కూటమి ప్రభుత్వం నీటి సంఘాలను పునరుద్ధరించిందన్నారు. వ్యవసాయ ఆధారిత నియోజవర్గంలో రైతుల అవసరాలు తీర్చడమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు తెలిపారు. గత వైసీపీ పాలకుల తీరుతో గత ప్రభుత్వంలో అవనిగడ్డ నియోజవర్గంలో నలుగురు రైతులు ఆత్మహత్యకు పాల్పడగా వారి కుటుంబాలకు నారా లోకేష్, పవన్ కళ్యాణ్ రూ.లక్ష చొప్పున ఆర్థిక సహాయం చేశారని, అయినప్పటికీ గత ప్రభుత్వం, గత స్థానిక ప్రజాప్రతినిధి ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను పట్టించుకున్న దాఖలు లేవన్నారు. తమ కూటమి ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వంగా ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్లు అయినంపూడి భాను ప్రకాష్, బండ్రెడ్డి నాగ మల్లికార్జునరావులను ఇరిగేషన్ శాఖ డీఈఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డ్రైనేజీ శాఖ చల్లపల్లి డీఈఈ జే.బాబూ నాయక్, మచిలీపట్నం ఇరిగేషన్ శాఖ డీఈఈ వీరాంజనేయులు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, ఏఈఈలు పొనుగుమాటి చిరంజీవి, విన్నకోట రాంకుమార్, పొన్నూరు రవితేజ, ప్రసాద్, విజయ్, సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.




## పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలి

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** దుర్వ్యసనాలైన బీడీ, చుట్ట, సిగరెట్, ఖైనీ తదితర నిషేధిత పొగాకు ఉత్పత్తులకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని చల్లపల్లి కస్తూరిభా ప్రభుత్వ ఆరోగ్యకేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.శ్రీనివాస్ అన్నారు. చల్లపల్లి టీబీ యూనిట్ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవాన్ని సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, టీబీ ని అరికట్టేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. క్షయవ్యాధి ఏవిధంగా వ్యాపిస్తుంది, వ్యాధిని గుర్తించే పరీక్షలు, చికిత్సా విధానం గురించి వివరించారు. టీబీ మందులు ఉచితంగా పంపిణీ చేస్తామనీ, పోషకాహారం నిమిత్తం ప్రతి నెలా నగదు సహాయం రోగి ఖాతాలో జమ చేయబడతాయని వివరించారు. అనంతరం ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సుమా చౌదరి, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ ఉమామహేష్, డాక్టర్ శైలజ, డాక్టర్ వంశీపవన్, ఎన్టీఈపీ సూపర్వైజర్లు ఎస్ఎస్ జి.లలిత, ఎస్ఎల్ఎస్ పి. రాజేష్, ఎంపీహెచ్ఎస్ ఓ.కమల, ఎల్ టి.రతన్సింగ్, పురిటిగడ్డ పీహెచ్సీ సీహెచ్ ఓ సుమతి, ఆసుపత్రి సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## మాదక ద్రవ్యాల వాడకానికి వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ




**జగ్గయ్యపేట మార్చి 24 మేజర్ న్యూస్ :** స్వతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐలు ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వాడకానికి వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణంలోని మార్కెట్ యార్డ్ నుండి ప్రారంభమై కమల సెంటర్, ఎన్టీఆర్ సర్కిల్ వరకు కళాశాల విద్యార్థులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, వివిధ ప్రజాసంఘాల నాయకులతో ఈ ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్లెకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉక్కు కళా వేదికలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఎస్ ప్రణయ్ తేజ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముందు భగత్ సింగ్ చిత్రపటానికి ట్రైనీ ఐపీఎస్ అధికారిని మనిషా రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మనిషా రెడ్డి మాట్లాడుతూ భగత్ సింగ్ 23 సంవత్సరాల వయసులోనే దేశం కొరకు ఉరికంబాన్ని ముద్దాడారని, విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలి అన్నారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని డ్రగ్స్ వినియోగం జీవితాన్ని నాశనం చేస్తుంది అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థిలో ఏదో ఒక స్కిల్ ఉంటుందని దాన్ని గుర్తించి ముందుకెళ్లి లక్ష్యాన్ని చేరుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు అన్నారు. ఐద్వా నాయకులు ఎస్ నాగమణి, విశ్వ భారతి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జల్లా తిరుపతిరావు, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న మాట్లాడుతూ యువత డ్రగ్స్ బారినపడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అన్నారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని కాలాన్ని వృధా చేసుకోకుండా లక్ష్య సాధన కోసం కృషి చేయాలన్నారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగాల భర్తీ చేయడంతో పాటు డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాటం చేస్తుందన్నారు. భారతదేశంలో ఉన్న యువత ఏ దేశంలో కూడా లేదని, యువత సరైన మార్గంలోకి వెళ్లి పనిచేస్తే దేశం దానంతటదే అభివృద్ధి చెందుతున్నారు. నేడు డ్రగ్స్ ను సేవించి తల్లి, చెల్లి, అక్క అనేది కూడా చూడకుండా నేడు వారిపై అఘాయిత్యాలు జరగటం దురదృష్టకరమన్నారు. మహిళలు, యువత, విద్యార్థులు ఏకతాటిపై నిలబడి పోరాడితే సాధించలేనిది ఏమీ లేదన్నారు. డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాటం చేయడంతో పాటు అందరూ సహకరించి డ్రెస్ నిర్మూలన కొరకు పనిచేస్తే డ్రగ్స్ ను నిర్మూలించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట సిఐ పి వెంకటేశ్వరరావు, చిల్లకల్లు ఎస్సై టి సూర్య శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్, ఆలీ, ప్రజా సంఘాల నాయకులు ఎం సోమేశ్వరరావు, కె లింగారావు, షేక్ గౌస్ మియా, కె శ్రీనివాస్, దంతాల నరేంద్ర, కాకనబోయిన వెంకటేశ్వర రావు, కోటా రవికుమార్, షేక్ మీరా సాహెబ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## అమెరికాలోనీ ఫిలిక్స్‌లో గుడివాడ వాసి ఆత్మహత్య



**6నెలలుగా ఉద్యోగంలేక తనువు చాలించిన వైనం**

**గుడివాడ, మేజర్ న్యూస్:** అప్పో సప్పో చేసి అగ్రరాజ్యం అమెరికాలో అడుగిడితే కుటుంబం జీవనరేఖే సమూలంగా మారిపోతుందని నమ్మాడా యువకుడు. కుమారుడి ఆకాంక్షలకు అనుగుణంగానే ఉన్నదంతా ఊడ్చి చదివించారు తల్లిదండ్రులు. వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా మంచిగా చదివి డాలర్ల రెక్కలు కట్టుకుని అమెరికా వెళ్లాడు. కోవిడ్ తర్వాత ప్రపంచం తలకిందులైందన్న వాస్తవాన్ని గ్రహించలేదు. డాలర్ల కల కలగానే కరిగిపోతుందని మాత్రం ఊహించలేకపోయాడు. 6నెలలుగా ఉద్యోగం లేక తీవ్ర మనోవేదనకు గురై బలవ్మరణం పొందాడు. కొడుకు మరణ వార్త విని ఊహించని హఠప్పరిణామంతో కట్టుకున్న భార్య, కన్న తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. వీరి శోఖసముద్రం ఇరుగూ.. పొరుగు వారిని సైతం కంట తడి పెట్టిస్తుంది. గుడివాడకు చెందిన కొల్లి అభిషేక్ అనే వ్యక్తి అమెరికాలోనీ ఫిలిక్స్‌లో నివసిస్తూ ఆత్మహత్య చేసుకున్నాడు. ఆరు నెలల నుంచి ఉద్యోగం లేకపోవడం, అమెరికాలో ప్రస్తుతం ఉన్న ఆంక్షలతో మనస్థాపంతో అభిషేక్ ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తుంది. అభిషేక్ కు ఏడాది క్రితమే వివాహమైంది. కుమారుడి మరణ వార్త విన్న తల్లితండ్రులు శోకసముద్రంలో మునిగిపోయారు. అభిషేక్ తండ్రి శ్రీనివాసరావు గుడివాడలో ఓ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు.


## 27న ఇఫ్తార్ విందు

**సన్నద్ధత సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మార్చి 24, మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 27న ముస్లిం సోదరులకు విజయవాడలోని ఏ ప్లస్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించే ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారని.. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ఇఫ్తార్ విందు రాష్ట్రస్థాయి కార్యక్రమం సన్నద్ధతపై చర్చించేందుకు కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక వాతావరణంలో కార్యక్రమం సజావుగా జరిగేందుకు అధికారులు ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేయాలని.. విందుకు సంబంధించిన ఏర్పాట్లతో పాటు తాగునీటికి, చేతులు శుభ్రం చేసుకునేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అవసరం మేరకు పారిశుద్ధ్య సిబ్బందిని ఏర్పాటు చేసి ఆవరణ ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, మొబైల్ టాయిలెట్లు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసు శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వీవీఐపీలు, వీఐపీలు, ఇతర ప్రముఖులు, మతపెద్దలు తదితరులు కార్యక్రమానికి హాజరుకానున్న నేపథ్యంలో ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని, పార్కింగ్‌కు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఆటంకం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రత్యేకంగా వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్‌కు కూడా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, వక్ఫ్‌బోర్డు సీఈవో షేక్ మహ్మద్ అలీ, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీ యాకుబ్ బాషా, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అబ్దుల్ రబ్బాని, వక్ఫ్ ఇన్స్పెక్టర్ ఖాజా మస్తాన్, మైనార్టీల ప్రతినిధులు నాగుల్ మీరా, ఎంఎస్ బేగ్, ఫతావుల్లా, ఫిరోజ్, రఫీ, ఖాజా, సత్తార్, ఫైజాన్, షమీ, షకీల్ తదితరులతో పాటు రెవెన్యూ, పోలీస్, వీఎంసీ, వైద్య ఆరోగ్యం తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా హోంమంత్రి జన్మదిన వేడుకలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పుట్టినరోజు వేడుకలను అవనిగడ్డ టిడిపి కార్యాలయంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పలువురు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని హోం మంత్రి అనిత తన పదవికే వన్నె తెచ్చారని కొనియా డారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి స్వీట్స్ పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మహిళ నాయకులు, జనసేన వీర మహిళలు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇసుక లారీలను నిలిపివేయండి





**భారీ వాహనాల రాకపోకలతో ఇక్కట్లు పడుతున్న ప్రజలు**

**ఇసుక రోడ్లపై పడటంతో యధేచ్ఛగా యాక్సిండెట్లు**

**సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సంబంధిత అధికారులను కోరిన విజయవాడ డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ**

**ప్రజల అభ్యర్ధన మేరకు లారీల రాకపోకలు నిలిపివేసిన అధికారులు**

**తక్షణస్పందనకు డిప్యూటీ మేయర్, సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు**

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** కరకట్ట మీదుగా విజయవాడ నగరానికి ప్రజల అవసరాల దృష్ట్యా ఇసుక రవాణాను జరుగుతూ వస్తోంది. అయితే ఇటీవల వాహనాల సంఖ్య వందలలోకి చేరడంతో 15వ డివిజన్ రామలింగేశ్వర నగర్, పడవల రేవు సెంటర్ లో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విజయవాడ డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ అన్నారు. సోమవారం సంబంధిత అధికారులైన ట్రాఫిక్ ఏసీసీ వంశీధర్ గౌడ్, సీఐ రామారావు, వీఎంసీ సీఈ శ్రీనాథ్ రెడ్డి, ఈఈ సామ్రాజ్యం ఆమె సమస్యను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె వారితో మాట్లాడుతూ రామలింగేశ్వర నగర్ మెయిన్ రోడ్డు రహదారిపై వందలకు సంఖ్యలో భారీ వాహనాలతో ఇసుకను రవాణా చేయటం వలన రహదారులపైన పడుతున్న ఇసుక ద్వారా యాక్సిడెంట్లు అవ్వడం జరుగుతుందని, చిన్న పిల్లలు స్కూల్‌కి వెళ్ళడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని, అదేవిధంగా ఓవర్ లోడ్ వలన వెనాకాల వచ్చే ద్విచక్ర వాహనదారుల ఇబ్బందులు గురవడం ఇక్కడ పరిపాటిగా మారిందన్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు వినతిపత్రం అందించారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ లో జరుగుతున్నున్న కౌన్సిల్ లో ఈ విషయాన్ని ఎజెండాగా పెట్టడం జరుగుతుందని, మున్సిపల్ కమిషనర్, పోలీస్ కమిషనర్‌కి వినతి పత్రం అందజేయడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు మాట్లాడుతూ వెంటనే రెండు జిల్లాల కమిషనర్ ల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు చేపడతామని, ఇప్పటికే వాహనాల రాకపోకలను నిలిపివేసిట్లుగా అధికారులు డిప్యూటీ మేయర్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ తో పాటు స్థానిక 15వ డివిజన్ ప్రజలు రెండు జిల్లాల పోలీస్ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వెంట మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చెల్లారావు, ఏఈ నూకుల సత్యనారాయణ, శివ, చిన్న, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మంటాడ వెంకటేశ్వరస్వామి ఆలయంలో హుండీల లెక్కింపు

**పమిడిముక్కల మార్చి 24 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం మంటాడ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ వంశపారంపర్య కుటుంబ సభ్యుడు అగస్త్యరాజు రామమోహనరావు, దేవాలయ కార్యనిర్వహణ అధికారి ఆర్.మాధవీలత ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆలయంలోని హుండీల ద్వారా రూ.3,38,167 ల నగదు వచ్చినట్లు కార్యనిర్వాహణాధికారి మాధవీలత తెలిపారు. పలువురు భక్తులు స్వచ్ఛందంగా ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. పమిడిముక్కల ఏఎస్ఐ రాజకుమార్ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టి పర్యవేక్షించారు.



## యంఆర్పీయస్, అన్ని అనుబంధ సంఘాలతో సమీక్ష

**వర్గీకరణకు మద్దతు తెలిపిన ప్రజాప్రతినిధులందరికీ కృతజ్ఞతలు తెలిపిన నేతలు**




**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** మహాజననేత పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఉమ్మడి కృష్ణా జిల్లా, యంఆర్పీయస్, అన్ని అనుబంధ సంఘాల సమావేశం విజయవాడ రూరల్, నల్లకుంటలో జరిగిందని ఉత్తర, కోస్తా జిల్లాల ఇంచార్జ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలీషా మాదిగ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ కి, క్యాబినెట్లో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన మంత్రులకు, ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి, శాసన సభ్యులందరికీ, సామాజిక కోణంలో వర్గీకరణకు మద్దతు తెలిపిన ప్రజాప్రతినిధులందరికీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తరపున, యంఆర్పీయస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామ న్నారు. రిజర్వేషన్ల వర్గీకరణ విజయ సారథి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆనందోత్సవాలు జరిపారు. అనంతరం ఉమ్మడి జిల్లాల్లో కమిటీల నిర్మాణంపై, జిల్లాల్లో జరుగుతున్న పరిస్థితులపై సమీక్ష సమావేశం జరిపి భవిష్యత్తులో మంద కృష్ణ మాదిగ రాష్ట్ర పర్యటనలో భాగంగా ప్రతి జిల్లాలో ఆయనకి ఘనంగా స్వాగతం పలికేలా వేల సంఖ్యలో డప్పులతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ, గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని నియోజకవర్గాల్లో, గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా అన్ని అనుబంధ సంఘాల కమిటీలు పూర్తి నిర్మాణం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి యంఆర్పీయస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ, యంఆర్పీయస్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ, యంయస్పీ సీనియర్ నాయకులు ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ, యంయస్పీ జాతీయ నాయకులు కూచిపూడి సత్యం మాదిగ, ముఖ్య అతిథులుగా పాల్గొనగా, యంయస్పీ జాతియ నాయకులు మంద వెంకటేశ్వరరావు మాదిగ, యంయస్పీ రాష్ట్ర నాయకులు కోట దానియేలు మాదిగ, యంఆర్పీయస్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఆదూరి నాగమల్లేశ్వరరావు మాదిగ, యంయస్పీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మంద పిచ్చి మాదిగ, యంయస్పీ కృష్ణా జిల్లా అధ్యక్షులు కొల్లూరి బసవ మాదిగ, యంయస్పీ జిల్లా అధికార ప్రతినిధి లింగాల నరసింహులు మాదిగ, మంద వేణు మాదిగ, మొండితోక విజయ్, కాంపాటి వెంకటేశ్వరరావు మాదిగ, సిద్దిల జయరాజ్ మాదిగ, పేటేటి ప్రభాకర్, యంఈఎఫ్ రాష్ట్ర నాయకులు దేవరపల్లి విక్టర్ బాబు మాదిగ, బొకినాల కృష్ణ పసుమర్తి దినేష్, గోపాలకృష్ణ, కృష్ణమోహన్, నూకపోగు ఏసు, ఇసుకపల్లి చంటి, వేల్పుల సురేష్, మాతంగి దావీదు, బీడెల్లి మరియా, మార్కపుడి రామారావు, బంక రాజు, వింజమూరు విష్ణు, జిల్లా సురేష్, బేదపూడి జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.





## చలివేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సౌమ్య

**నందిగామ, మార్చి 24, మేజర్ న్యూస్ :** పట్టణంలో వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని, నందిగామ మున్సిపాలిటీ వారి సహకారంతో పట్టణంలో 7 చలివేంద్రాలను నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కమిషనర్ రమణబాబు, కూటమినేతలతో కలిసి ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు మంచినీటి సరఫరా తప్పనిసరి అని, అన్ని ముఖ్య ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా గ్రామాల నుంచి పట్టణాలకు వచ్చిపోతున్న ప్రయాణికులకు తాగునీటి సౌకర్యం అందించేందుకు, ప్రతి గ్రామంలోనూ చలివేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.త్వరలోనే నియోజకవర్గంలోని అన్ని ముఖ్య కేంద్రాలలో, గ్రామాల్లో చలివేంద్రాల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల కోసం నిరంతరం సేవలు అందించడంలో అందరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆర్డీవో ఆకస్మిక తనిఖీ



**నందిగామ, మార్చి 24, మేజర్ న్యూస్ :** పట్టణంలోని జిల్లా పరిషత్‌లో పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రశాంత వాతావరణంలో సమర్ధవంతంగా పదో తరగతి పరీక్షల నిర్వహణకు, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. వేసవి ఉష్ణోగ్రతలు నేపథ్యంలో తాగునీటితో పాటు వైద్య శిబిరాన్ని పరిశీలించారు.

## రవి సీజన్లో పంటలు పరిశీలన



**నందిగామ, మార్చి 24, మేజర్ న్యూస్ :** మండలంలోని కేత వీరుని పాడు గ్రామంలో (ఆర్. యస్.కే.) రైతు సేవ కేంద్రంను నందిగామ డివిజన్ ఏ. డి.ఏ. ఐ.కే. శ్రీనివాస్ సందర్శించినారు. ఈ- పంట నమోదు, రబీ సీజన్లో పంట వేసిన రైతుల ఈ కేవైసీ ని పరిశీలించి, పంట నమోదు కార్యక్రమాన్ని గురించి వి.ఏ.ఏ. మస్తాన్ ను అడిగి తెలుసుకున్నారు. కేతవీరునిపాడు గ్రామంలో రబీ సీజన్లో ఈ పంట లో నమోదైన సామాజిక తనిఖీ నిమిత్తము ఏర్పాటు చేసిన రైతుల వివరాల జాబితా ప్రదర్శనను పరిశీలించారు. రైతులకు రాయితీ తో కూడిన ట్రాక్టర్ యొక్క యంత్ర పరికరాలు, తైవాన్ స్ప్రే, బ్యాటరీ స్ప్రే అందుబాటులో కలవు కావాల్సిన రైతులు ఆన్లైన్ లో నమోదు చేసుకోవాని కోరారు. అదేవిధంగా 2024-25 రబీ సీజన్ లో మొక్కజొన్న పంట అధికంగా వేయడంతో మొక్కజొన్న పంట పొలాలను పరిశీలించారు. అనంతరం రైతులకు తగిన సలహాలు సూచనలు తెలియజేయడం జరిగిందని కేతవీరునిపాడు రైతు సేవా కేంద్రం ఇంచార్జ్ గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ మస్తాన్ తెలిపారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999